Andhra Jyothi 01- 03/06/14

## మెట్రోరైల్ కార్యాలయంలో ఘనంగా

# తెలంగాణ ఆవిర్భావ వేడుకలు



ఆవిర్భావ వేడుకల సందర్భంగా కేక్ కట్ చేస్తున్న మెట్రో రైల్ ఎండీ ఎన్వీఎస్ రెడ్డి

ఆంధ్రజ్యోతి, హైదరాబాద్ సిటీ : మెట్రోరైల్ భవన్‌లో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని హైదరాబాద్ మెట్రోరైల్ సిబ్బంది, అధికారులు ఘనంగా జరుపుకొన్నారు. ఈ సందర్భంగా ఇంజనీర్లు, సిబ్బందిని మెట్రోరైలు ఎండీ ఎన్వీఎస్ రెడ్డి అభినందించారు. తెలంగాణ సంప్రదాయాలు, సంస్కృతి, తెలుగు సాహిత్యానికి అందించిన సేవలు అన్నింటినీ ఈ సందర్భంగా గుర్తుచేసుకున్నారు. హైదరాబాద్‌ను విశ్వనగరంగా చేయడంలోను, రాష్ట్రాభివృద్ధిలోనూ మెట్రోరైల్ ప్రాజెక్టు కీలక పాత్ర పోషిస్తోందని ఆయన అన్నారు. ఇలాంటి ప్రతిష్మాత్మక ప్రాజెక్టును వీలైనంత త్వరగా, షెడ్యూలు సమయంలోనే పూర్తిచేసేందుకు సిబ్బంది, ఇంజనీర్లు పునరంకితం కావాలని, కొత్త ఉత్తేజంతో పనిచేయాలని ఎన్వీఎస్ రెడ్డి కోరారు.

Namasthe Telangana Dt 03/06/14

# కొత్త రాష్ట్రంలో చిత్తశుద్ధితో పని చేద్దాం



కేక్ కట్ చేస్తున్న హెచ్ఎంఆర్ ఎండీ ఎన్వీఎస్‌రెడ్డి

సిటీబ్యూరో, టీమీడియా : కొత్త రాష్ట్రంలో చిత్తశుద్ధి.. అంకితభావంతో పనిచేసి తెలంగాణ రాష్ట్రాభివృద్ధిలో భాగస్వాములవుదామని హైదరాబాద్ మెట్రోరైలు(హెచ్ఎంఆర్) ఎండీ ఎన్వీఎస్ రెడ్డి ఉద్యోగులకు పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ వేడుకల్లో భాగంగా సైఫాబాద్‌లోని మెట్రోరైల్ భవన్‌లో కేక్ కట్‌చేసి ఇంజినీర్లు, ఉద్యోగులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎన్వీఎస్ రెడ్డి మాట్లాడుతూ మెట్రో రైలు ప్రాజెక్ట్ నిర్మాణంతో హైదరాబాద్ ప్రపంచస్థాయి నగరంగా అభివృద్ధి చెందుతుందన్నారు. కార్యక్రమంలో చీఫ్ ఇంజినీర్ జియావుద్దీన్, ఇతర ఇంజినీర్లు విష్ణువర్ధన్‌రెడ్డి, రాజేశ్వర్, మల్లికార్జున్ పాల్గొన్నారు.

Prajasakthi D- 03/06/14

మంగళవారం 03-06-2014

# గ్రేటర్ మణిహారంగా మెట్రోరైలు



సమావేశంలో మాట్లాడుతున్న ఎన్ వివిఎస్ రెడ్డి

**హైదరాబాద్‌ప్రతినిధి :** గ్రేటర్ హైదరాబాద్‌కు మెట్రోరైలు ప్రాజెక్టు మణిహారంగా మారిందని, హైదరాబాద్ అంతర్జాతీయ నగరంగా మారాలంటే మెట్రోరైలే కీలకమని మేనేజింగ్ డైరెక్టర్ ఎన్‌విఎస్.రెడ్డి అన్నారు. మెట్రోరైలు భవన్‌లో సోమవారం తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ ఉత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన తెలంగాణ చరిత్రను ఇంజనీర్లకు వివరించారు. తెలుగుసాహిత్యంలో తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలు ఎంతో ప్రాముఖ్యత సంతరించుకున్నాయని తెలిపారు. కొత్త రాష్ట్రంలో మెట్రోరైలు ప్రాజెక్టు పనులను వేగవంతం చేయాలని, నిర్ధేశిత సమయానికల్లా ముందుగానే పూర్తిచేయాలని సూచించారు. అంతకుముందు ఎన్‌విఎస్.రెడ్డి కేక్‌కట్‌చేసి సంబరాలు చేసుకున్నారు.

The Munsif    DI-03/06/14



روزنامہ منصف حیدرآباد

# مٹ . . یل بھون میں یوم تاسیس تلنگانہ کا انعقاد

## مینجنگ ڈائرکٹر این وی ایس ریڈی کا خطاب

حیدرآباد۔2 جون (منصف نیوز بیورو) مینجنگ ڈائرکٹر حیدرآباد میٹرو ریل این وی ایس ریڈی نے آج حیدرآباد میٹرو ریل بھون میں یوم تاسیس تقریب کے کیک کاٹا اور اسٹاف کو تلنگانہ ریاست کی تشکیل پر



مبارکباد دی اور انہیں تلنگانہ کی تاریخی، تہذیبی، ثقافتی اہمیت سے واقف کروایا۔ انہوں نے کہا کہ حیدرآباد میٹرو ریل پراجکٹ تلنگانہ کا ایک اہم پراجکٹ ہے۔ اس پراجکٹ کی تکمیل کے بعد حیدرآباد ایک عالمی شہر بن جائے گا۔ انہوں نے عہدیداروں کو مشورہ دیا کہ وہ سخت محنت اور دلچسپی کے ساتھ حیدرآباد میٹرو ریل پراجکٹ کو جلد سے جلد تکمیل کرلیا۔